ఆయనను లేపెనని, నీ హృదయమందు విశ్వసించిన ఎడల, నీవు రక్షింప బడుదువు. రోమ 10:9, 10,13.

ప్రియ స్నేహితుడా! ప్రభువు నిన్ను ప్రేమించి, నీ పాపములకు ప్రాయశ్చిత్తముగ తన రక్తమును చిందించి, "సమాప్తమయినదని" గట్టిగ అరచెను. నీవు చేయవలసినదంత నీవు ఆయనను రక్షకునిగ అంగీకరించుము. నీవు ప్రార్ధించుము ప్రభువా, నా పాపముల నుండి నన్ను రక్షించుము. నా పాపములు అవిశ్వాసము తీసివేసి, నా హృదయములోనికి ఈ దినమే రమ్ము. నీవు క్రీస్తుని అంగీకరించినచో మాకు వ్రాయండి. మేము మీరక్షణ గురించి విని సంతోషించెదము.

HopeTractMinistry
of Bethel Baptist Church
P.O. BOX 1115 ● YORK, SC 29745 ● 803-684-1535
WWW.HOPETRACTS.ORG
It Is Finished (Telugu) Tract 561



ఇది శిలువలో ప్రభువు ఆఖరిగ పలికిన మాట అనగ "సమాప్తమాయెను" ఈ మాటలు యోహాను సువార్త 19:30 "యేసు చిరకను పుచ్చుకొని- సమాప్తమైనదని చెప్పి తలవంచి ఆత్మను అప్పగించెను.

దేవుని నీతి ప్రకారము అందరి కొరకు క్రీస్తు చనిపోవుట ఆయనకు తృప్తినిచ్చెను. మన రక్షణ కొరకు ఆ దినమున శిలువలో తన రక్తమును చిందించెను.

లూక 23:39-43 ఇక్కడ క్రీస్తు శిలువలో చనిపోవు చున్నాడు. అందులో ఒక నేరస్తుడు ఈ విధముగ వేడుకొనెను. ప్రభువా నీవు నీ రాజ్యములోనికి వచ్చునపుడు నన్ను జ్ఞాపకము చేసుకోమనెను. అందుకాయన వానితో- నేడు నీవు నాతో కూడ పరదైసులో ఉందువని నిశ్చయముగ నీతో చెప్పుచున్నాను. నిజముగ ఇతడు ఆ దినమున రక్షింపబడెను. ఒకప్పుడు ఇతడు చాల చెడ్డవాడు - ఇతడు చెప్పెను మన తప్పిదములకు ఈ శిక్ష తగును". రక్షణ క్రియల వలన కలిగేది కాదు. మరియు వేరొక పద్ధతి ద్వార రక్షణ పొందలేము. నరకమునకు పోవలసిన ఈ దొంగ, ప్రభువు కృప వల్ల రక్షింపబడెను. "విశ్వాసము ద్వార కృపచేత రక్షింపబడితిరి. ఇది మీ వలన కలిగినది కాదు. దేవుని వరమే" ఎఫెస్సి 2:8-9.

దేవుని యందు మనము ఎంతో నీతిమంతులుగ, మంచి వానిగ కనిపించాలని తలంచెదము. కాని "మనమందరము అపవిత్రులవంటి వారమైతిమి. మా నీతి క్రియలన్నియు మురికి గుడ్డలువలెఆయెను. యెషయ 64:6.

కొన్ని విషయాలు నీవు తెల్సుకొనవలెను.

**1. నీవు పాపివి:** "వ్రాయబడిన ప్రకారము నీతిమంతుడు లేడు, ఒకడును లేడు" రోమ 3:10. అందరూ పాపము చేసి దేవుని మహిమ పొందలేక పోవుచున్నారు. రోమ 3:23.

**2. నీ పాపములకు ప్రాయచిత్తము చెల్లించెను.** "పాపము వలన వచ్చు జీతము మరణము" రోమ 6:23. "పాపము చేయువాడు మరణము పొందును. యెహెజ్కెలు 18:20. మరణము గురించి ప్రకటన గ్రంథములో ఈలాగు కలదు". "మరణము మృతుల లోకము అగ్నిగుండములో పడవేయబడెను. ఈ అగ్నిగుండము రెండవ మరణము. ఎవని పేరయిన జీవగ్రంథమందు వ్రాయబడినట్టు కనబడని యెడల, వాడు అగ్నిగుండములో పడవేయబడెను"- ప్రకటన 20:14-15.

**3. యేసు నీ రుణమును తీర్చెను :** "దేవుడు మన ఎడల తన ప్రేమను వెళ్ళడి చేయుచున్నాడు. ఎట్లనగ మనము పాపులమై యుండగ, క్రీస్తు మనకొరకు చనిపోయెను". రోమ 5:8 "దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగ తన అద్వితీయ కుమారునియందు విశ్వాసముంచు ప్రతివాడు నశింపక నిత్యజీవమఖు పొందుటకు క్రీస్తుని అనుగ్రహించెను" యోహాను 3:16 యేసుక్రీస్తు ద్వార నిత్యజీవము పొందగలము. రోమ 6:23 "మనము పాపముల విషయమై చనిపోయి, నీతి విషయమై జీవించునట్లు, ఆయన తానే తన శరీరమందు మన పాపములను మ్రాను మీద మోసికొనెను".

**4. నీవు దేవుని బహూమానము అందుకోవలయును :** యేసు ప్రభువని నీ నోటితో ఒప్పుకొని, దేవుడు మృతులలో నుండి,